

వివరాలు మెయిన్‌లో

**8న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయండి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 06 సెప్టెంబరు , 2025 | పేజీలు : 04







# నల్లగొండలో నిమజ్జన శోభాయాత్ర జోష్..

### ఆటపాటలతో తీన్మార్ దరువులతో కొనసాగిన శోభాయాత్ర..

### పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ..

### శోభాయాత్రను తిలకించేందుకు వచ్చిన ప్రజలు..



**ప్రజాపక్షం/నలగొండ టౌన్** : పట్టణంలోని వివిధ వినాయక ఉత్సవ సమితి సభ్యులు తొమ్మిది రోజులపాటు గణేశునికి నవ రాత్రి పూజలు నిర్వహించి శుక్రవారం నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాడవాడల, వినాయకుని విగ్రహాలు నెలకొల్పి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి 10వ రోజు నిమజ్జన శోభాయాత్రకు భారీ ఏర్పాట్లు నిర్వహించి చివరి రోజు గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి మెక్కులు చెల్లించుకున్నారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు వివిధ వాహనాలను రంగులతో అలంకరించి శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు గణేష్ మహరాజ్ కి జై అంటూ చిన్న పెద్ద ఆడ మగఅనే తేడా లేకుండా తీన్మార్ దరువులకు స్టెప్పులు వేస్తూ ఆటపాటలతో కోలాట బృందాలతో, భజన చెప్పులతో శోభయాత్రను. పలు మండపాల వద్ద రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. జిల్లా ఎస్పిఆధ్వర్యంలో డిఎస్పి పర్యవేక్షణతో భారీ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా వినాయకుని మండపాల వద్ద లడ్డు వేలంపాటలు ఆసక్తిని రేపాయి. కొన్ని ప్రాంతాలలో లడ్డు వేలం పాట పోటాపోటీగా కొనసాగింది. లక్షలు వేలు హెచ్చించి భక్తులు లడ్డును సొంతం చేసుకున్నారు. నల్లగొండ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. అదే తరహాలో జిల్లా పోలీస్ శాఖ కూడా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అడుగడుగునా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నిమజ్జన శోభాయాత్రను తిలకించేందుకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తిలకించారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాధుడు..

### సూర్యాపేట జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిసిన గణేష్ నిమజ్జనాలు



వివరాలు మెయిన్‌లో



## అన్నదానం మహాదానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అన్ని దానాల్లోకెల్లా అన్న దానం మహా దానమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శుక్ర వారం పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కమిటీ సభ్యులు 9రోజులపాటు ఎంతో నిష్ఠగా పూజలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు చిలుకూరు బాలకృష్ణ, మాజీ కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, దేశిడి శేఖర్‌రెడ్డి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి



**ప్రజాపక్షం/కోదాడ:** రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని కాపాడాలని కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని మహమ్మద్ నల్లల్లాహు అలైహి వ సల్లం జన్మదినం సందర్భంగా ప్రతిభా బ్లూమ్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. తల్లి జన్మనిస్తుందని, రక్తదాత పునర్జన్మను ఇస్తాడన్నారు. మానవ రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని, రక్తదాతలే ప్రాణదాతలు అన్నారు. ఈ సందర్భంగా 50 యూనిట్ల రక్తాన్ని సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు అందజే శారు. ఈ కార్యక్రమంలో సరాయే మీర్ అలం, మసీద్ ఇమామ్, ముక్తి అపార్, మౌలానా, ప్రతిభ బ్లూమ్స్ కర స్పాండెంట్ అలీ జహీర్, సిరాజ్, మౌళాన, అయోగ్ మౌలాన, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుడికి ఉపశమనం

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : దేశంలో జీఎస్టీ స్లాబులు తగ్గించి నిత్యవసర సరుకుల భారం తగ్గించిన సంద ర్భంగా తుర్కపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రప టానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ప్రతి భారతీయునికి అన్ని రంగాల వినియోగదారులకు ఉప శమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మి నారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చాంద్ పాషా, జిల్లా గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి మలోత్ రమేష్, జిల్లా గిరిజన మోర్చ ఉపా ధ్యక్షుడు భానోత్ శంకర్, యువ మోర్చ జిల్లా కార్య దర్శి మేకల పాండు, మండల సీనియర్ నాయకులు కందుకూరి చెల్మయ్య, దొంకని రాజు గాడ్,పెండం నర్సింహులు, గోనె కృష్ణ, కందుకూరి వేణు, బూత్ అధ్యక్షులు గుండెబోయిన మల్లేశం, శ్రీకాంత్ నాయక్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.



# తిరుమల ట్రేడర్స్‌పై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలి



**ప్రజాపక్షం/చండూరు:** యూరియాను అడ్డదారిలో అర్ధరాత్రి బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరకు విక్రయిస్తున్న చండూరులోని తిరుమల ట్రేడర్స్‌పై తగు చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి సీజ్ చేయాలని సంబంధిత అధికా రులను సిపిఐ చండూరు మండల కార్య దర్శి నల్పరాజు సతీష్ కుమార్ కోరారు. శుక్ర వారం ఆయన చండూరులో మాట్లాడుతూ తిరుమల ట్రేడర్స్ గోదాములో నిలువ ఉన్న యూరియాను అర్ధ రాత్రి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ తమ తమ వద్ద యూరియా నిల్వలేదని కుంటి సాకుల చెప్పుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గుట్టు చప్పుడు కాకుండా యూరియాను అధిక ధరకు విక్రయిస్తు సొమ్ము కాజేస్తూ రైతు లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా రని అన్నారు. తిరుమల ట్రేడర్స్‌పై అధి కారులు తనిఖీ చేసి అక్రమ నిల్వలను గుర్తించిన ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారును ప్రశ్నిం చారు. ఇప్పటికైన వెంటనే తిరుమల ట్రేడర్స్‌ను సీజ్‌చేసి తగుచర్యలు తీసుకొని కేసు నమోదు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి రాములు , పల్లె యాదయ్య, బండమీది వెంకన్న, దోటి వెంకన్న, సిహెచ్ ఊషయ్య , ఇరిగి సంజీవ తది తరులు పాల్గొన్నారు.

# శివసాయి నగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డు శివసాయినగర్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగగా కమిటి సభ్యులు నిర్వ హిస్తున్నారు. శుక్రవారం స్వామి వారికి ప్రత్యేకపూజ కార్యక్రమాల అనంతరం లడ్డువేలం పాట నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు స్వామి వారికి పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ ముత్తవ రపు పాండురంగారావు, నాయకులు గుళ్లపల్లి సురేష్, క్రరి శివ సుబ్బారావు, మాజీ ఎంపిపి బొలి శెట్టి నాగేంద్రబాబు, మేళ్లచెరువు హనుమంతరావు, మునగ నాగేశ్వరరావు, రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

**భవాని నగర్‌లో అన్నదానం ప్రారంభించిన వేనేపల్లి**

వరసిద్ధి వినాయక స్వామి అశీస్సులతో ప్రజలందరు సుబిక్షంగా ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనే పల్లి చందర్‌రావు అన్నారు. కోదాడ పట్టణంలోని భవాని నగర్‌లో వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి భాస్కర్, నర్సి రెడ్డి, తీగల సీతరామయ్య, శ్రీనివాసరావు, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, అజంతా, భక్తులు పాల్గొన్నారు.

# మానవతా ధృక్పథం చాటుకున్న బత్తుల ఉషయ్య



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** అవిటి తనంతో ఎక్కడకు పోలేని దీన స్థితిలో ఉన్న వికలాంగుడికి సొంత ఖర్చులతో మూడు చక్రాల వాహనము ను కొనిచ్చి తన ఉదార స్వభావంను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య చాటుకున్నారు. శుక్ర వారం మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన వికలాంగుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి రెడ్డి ప్రతాప్ రెడ్డి కి రూ.40 వేల రూపాయలు విలువచేసే విద్యుత్ బ్యాటరీ ట్రై సైకిల్ ను నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య తన సొంత డబ్బులతో కొనిచ్చి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నల్లబోతు సత్తయ్య, చిరుమర్తి ధర్మయ్య, గుత్తా నర్సి రెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, సోమ నబోయిన మల్లయ్య, మోదుగు శేఖర్ రెడ్డి, కల్లూరి నర్సింహా,బొడిగె స్వామి,కొంపల్లి సైదులు, చిరుమర్తి అశోక్, సోమనబోయిన వెంకన్న, సోమనబోయిన లింగయ్య,మంద లింగయ్య,బిజ్జాల వెంకన్న, బిజ్జల రాంబాబు, బింగి శ్రీనివాస్, సోమనబోయిన స్వామి, సోమనబోయిన రవి, సోమనబోయిన లింగయ్య,కుక్కల వెంకన్న పాల్గొన్నారు.

## అర్చకుడికి సన్మానం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలం పరిధిలోని తిరుమల గిరి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ తరు వాత అన్నప్రసాదాలు తరువాత నవరాత్రుల లోపూ జలు సక్రమంగా చేసినందుకు తిరుమలగిరి భక్త బృందం , గ్రామ మాజీ సర్పంచ్ బోడ ఎల్లమ్మ శ్రీని వాస్ లు గ్రామ అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నర సింహచార్యులకు మణికంఠ చార్యులకుఘనంగా సన్మానం చేసి ఆశీర్వచనం తీసుకున్నారు ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ బోడ ఎల్లమ్మ శ్రీనివాస్ బొడ వినయ్ బాబు బోడ రవి బోడ కాశయ్య సోమయ్య శంకర్ పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండలంలోని చాడలో ఇటీవల మృతి చెందిన గంధమల్ల రాములు కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో రూ.5000 ఆర్థిక సహాయం అందిం చారు. ఈ కార్యక్రమంలో చాడ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బతి శ్రీధర్ రెడ్డి, నాయకులు మల్ల సిద్ధులు, పిఎసిఎస్ డైరెక్టర్ ఎండి మైమూద్, పార్టీ నాయకులు ముస్త్యాల సుదర్శన్, కంకటి నరేష్, ముస్త్యాల కృష్ణ, బెజ్జరబోయిన సతీష్, ముస్త్యాల శ్రీకాంత్, నరసింహ పాల్గొన్నారు.



## స్వర్ణభారతి ట్రస్టు సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/కోదాడ:** గణేష్ శోభయాత్రకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కోదాడ డివి స్పి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగా ధియేటర్ చౌరస్తాలో స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయ కులు, అధికారులు కలిసి గణేష్ నిమజ్జన భక్తులకు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ పంపిణీ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. సమాజ శ్రేయస్సు కోసం స్వచ్ఛందంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ట్రస్టు సభ్యులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు నీలా సత్యనారాయణ, సెక్రటరీ చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, చెన్నకేశవ రావు, పైడిమర్రి సత్తిబాబు, సుంకర లింగారెడ్డి, బండారు శ్రీనివాస రావు, ఓరుగంటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవా అవార్డులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బేతెస్థ ఆధారము (ట్రస్ట్) ద్వారా వివిధ రంగాలలో సామాజిక సేవలు అందించిన ప్రముఖులకు భారతరత్న, సెయింట్ మదర్ థెరిస్సా అవార్డులను అందజేశారు. శుక్రవారం శాంతినగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ దుర్గం కరుణశ్రీ, కోశాధికారి దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు చేతుల మీదుగా 60 మందికి అవార్డులతోపాటు శాలు వాలు, మెమొంటోలు, సర్టిఫికెట్లతో సత్కరించారు. ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో మరింత ముందుకు వెళ్ళేందుకు అవార్డులు ఉపకరిస్తాయన్నారు. అవార్డు గ్రహీతలు పేద ప్రజలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిషప్ సిహెచ్ సల్మాన్‌రాజు, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, రెవ డాక్టర్ పి జాన్‌మార్క్, చార్లెట్ అనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్‌రాజు, దైవసేవకులు పాల్గొన్నారు.

## కుమ్మరసంఘం అధ్యక్షుడిగా కృష్ణ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. తుర్కపల్లి మండల కుమ్మర సంఘం అధ్యక్షుడు దేవరు ప్పల ఐలయ్య, ఆలేరు నియోజకవర్గం కోకన్వీనర్ దేవరుప్పుల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీలో మాదాపూర్ గ్రామ కుమ్మర సంఘం అధ్యక్షునిగా ఇంద్రపాల కృష్ణను కమిటీ సభ్యులు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రుద్రారం బాలయ్య, అన్నారం శంకరయ్య, రామస్వామి, ప్రధాన కార్యద ర్శిగా అన్నారం రాజు, సహాయ కార్యదర్శిగా ఇంద్రపాల శ్రీను, ఇంద్రపాల కుమార్, కోశాధికారి ఇంద్రపాల శ్రవణ్, మాదాపూర్ యూత్ అధ్యక్షులుగా రేణిగుంట భాస్కర్, ఉపాధ్యక్షులు అన్నారం మహేష్, ప్రధాన కార్యదర్శిగా రుద్రారం సురేష్, కోశాధికారి అన్నారం కోటిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో మాదాపూర్ కుమ్మర సంఘం గౌరవ అధ్యక్షులు ఇంద్రపాల బాల నరసింహ, శంకరయ్య, గోవర్ధన్, మండల ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్, నాగాయపల్లి మల్లేష్ పాల్గొన్నారు.



# శోభాయాత్ర సభలో బిజెపి వర్సెస్ కాంగ్రెస్ నాయకుల తోపులాటలు

**ప్రజా పక్షం/నల్లగొండ:** గణేశుని నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా అనావాయితీ ప్రకారం నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ ఒకటో నెంబర్ వినాయకుని మండపం వద్ద ఏర్పాటుచేసిన పూజల కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిమజ్జన శోభాయాత్ర పూజలను నిర్వహించారు. పూజల అనంతరం మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడుతుండగా అక్కడే ఉన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నిమజ్జన శోభాయాత్ర లో రాజకీయాల గురించి మాట్లాడం సరైనది కాదని అడ్డు చెప్పడంతో అక్కడే ఉన్న జిల్లా ఎస్పి, డిఎస్పి పోలీస్ సిబ్బంది కట్టడి చేసే ప్రయత్నం చేస్తుండగా బిజెపి నాయకులు కార్యకర్తలు పోలీసులకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండడంతో కాంగ్రెస్ వర్సెస్ బిజెపి నాయకుల మధ్యన గందరగోళం ఏర్పడి ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో పోలీసులు మంత్రిని పంపించి ఇరు వర్గాలను చెదరగొట్టి బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని పోలీసు బలవంతంగా అరెస్టు



చేసేందుకు వాహనంలో ఎక్కిస్తుండగా బిజెపి నాయకులు కార్యకర్తలు వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు వారిని పక్కకు నెట్టేసి నాగం వర్షిత్ రెడ్డిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న నల్లగొండ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అరెస్టు చేసిన నాగం వర్షిత్ రెడ్డి కు వెంటనే విడుదల చేసి ఇక్కడ తీసుకురావాలని లేని ఎడల ఇక్కడి నుంచి కదిలేది లేదని తేల్చి చెప్పడంతో పోలీసులు చేసేదేం లేక నాగం



వర్షిత్ రెడ్డిని తిరిగి ఒకటో నెంబర్ విగ్రహం వద్దకు తీసుకువచ్చి వదిలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్, మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్ గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి రావుల శ్రీనివాస్ రెడ్డి, పల్లె రంజిత్ కుమార్ నాయకులు గుండెబోయిన జంగయ్య, దొడ్డి రమేష్ బీపంగి కిరణ్, మహిళా నాయకులు కోండ్రస్వరూప పాల్గొన్నారు.





## ఘనంగా గణేష్ నిమజ్జనం

**ప్రజాపక్షం/హాలియా:** గణేష్ నిమజ్జన ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. శుక్రవారం అనుమల మండలం చెక్ పోస్టు వద్ద గల ఎడమ కాలువలో గణేష్ శోభయాత్ర పన్నుల పండువగా నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీ కమీషన్ మందడి రామ దుర్గా రెడ్డి, హాలియా సీఐ సతీష్ రెడ్డి, హాలియా ఎస్సై సాయి ప్రశాంత్, నిడమనూరు ఎస్సై సురేష్,ఆర్ఐ నవీన్, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమం వద్ద సహాయక చర్యలు చేపట్టారు. విద్యుత్ దీపాలు, క్రేన్లు, గజ ఈతగాళ్లు నిద్ర సహాయక చర్యలు ఏర్పాటు చేసి ఎటువంటి ఇబ్బందులు తరతకుండా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.

## జిఎస్టి స్లాబుల్లో ఆర్థిక ఊరట

**ప్రజాపక్షం/వలిగొండ :** 56వ వస్తు సేవల పన్ను ( జిఎస్టి) మండలి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలకు మేలు చేసే విధంగా జిఎస్టి టాక్స్ను తగ్గిస్తూ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వలిగొండ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి స్లాబ్ ల గురించి ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు. ఇందులో ముఖ్యంగా 12 శాతం, 28 శాతం పన్ను స్లాబ్ లను పూర్తిగా రద్దు చేసింది. 12 శాతం స్లాబులను రద్దు చేయడంతో ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యవసర వస్తువులు ఇప్పుడు ఐదు శాతం స్లాబుల్లోకి రానున్నాయి.

## గణేష్ మండపాలకు వాకిటి అనంతరెడ్డి విరాళం



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం అరూరు గ్రామ పరిధిలో ఉన్న యూత్ కమిటీలు ప్రిన్స్ యూత్, ఫ్రెండ్స్ స్టార్ యూత్, టార్గెట్ యూత్, ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ, శ్రీకృష్ణ యూత్, మల్లికార్జున యూత్ అసోసియేషన్, జై భీమ్ యూత్, రామకృష్ణారెడ్డి కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులకు సత్తిరెడ్డి సమక్షంలో రూ.5000 అందజేశారు. మొత్తం ఎనిమిది గణేష్ మండపాలకు సంబంధించిన యూత్ సభ్యులకు ఒక్కొక్క యూత్ సభ్యులకు రూ.5000 చొప్పున రూ.40,000 గణేష్ మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళం యూత్ సభ్యులకు అందజేశారు. విరాళం అందజేసే కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, సత్తిరెడ్డి, చిలకమర్రి శ్రీను, రెబస్ నరేష్, లక్ష్మ ణ్ గౌడ్, బుర్ర శ్రీను, బుర్ర శ్రీకర్, బుర్ర మల్లేశం పాల్గొన్నారు.

## ఆనాధ వృద్ధులకు ఆశ్రమం కల్పించిన విజయమ్మ

**ప్రజాపక్షం/మునగాల:** ఆరుగురు ఆనాధ వృద్ధులను అన్ని తానై చూసుకుంటానని ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో ఆరుగురు ఆనాధ వృద్ధులకు అశ్రమం కల్పించి మానవత్వం చాటుకున్నారు. సూర్యాపేట పట్టణ పరిధిలోని కుడకుడ రోడ్డులో గల అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో గత కొంతకాలంగా అనాధవృద్ధులు అశ్రమం పొందుతున్నారు. కాగా ఇటీవల జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి సదరు ట్రస్టును అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ట్రస్టులో సౌకర్యాల కొరతతో పలువురు వృద్ధులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించారు. దీంతో సదరు ట్రస్టును మూసివేసి అందులో ఉన్న అనాధ వృద్ధులను పలు ప్రాంతాలలో ఉన్న అశ్రమాలకు తరలించాలని ఐసిడిఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అదేశించారు. దీంతో అన్నపూర్ణ చారిట్రబుల్ టరస్టులో అశ్రమం పొందుతున్న వృద్ధులు లక్ష్మినర్సమ్మ (75), లక్ష్మి, కొండా మరియమ్మ, లక్ష్మి, గన్నా లక్ష్మిలను ఐసిడి



ఎస్ అధికారులు శుక్రవారం ముకుందాపురం శివారులో ఉన్న ఇందిర ఆనాధశ్రమానికి తరలించారు. ఇదిలా ఉండగా కోదాడ మండల పరిధిలోని కంది బండ రాములమ్మ అనే వృద్ధురాలు కుమార్తె మృతి చెందడంతో అనాధ కావడంతో కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ అదేశాల మేరకు అశ్రమానికి తరలించారు. దీంతో అధికారులు అశ్రమ నిర్వాహకురాలు విజయమ్మను అభినందించారు.

## యూరియాను సరఫరాలో ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/చింతలపాలెం:** యూరియాను సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు.యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని, రైతులు గట్టిగా అడిగితే వాళ్లపై పోలీసులు చేయి చేసుకుంటున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఓ ఒక్క రైతు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని అన్నారు. రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేసి రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కెఎల్ఎన్‌రెడ్డి, కడియం వెంకటరెడ్డి, మధిర సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, పోతంశెట్టి శ్రీనివాసరావు, మైబెల్లి, అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, కందుల శ్రీనివాస రెడ్డి, కాకునూరి గోవిందరెడ్డి, పోదిల గోపయ్య, పోదుల శ్రీను, రామచంద్రరావు, నరేష్ పాల్గొన్నారు.



## భూభారతి కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రంలో మండల రెవెన్యూ కార్యాలయం సమీపంలో నూతనంగా భూభారతి కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యాలయం నిర్వాహకులు అయినా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్ కుమారులు బత్తిని వరుణ్ గౌడ్, అరుణ్ గౌడ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భూభారతి కార్యాలయము శుక్రవారం ప్రారంభించారు. ఈ భూభారతి సెంటర్లో దస్తావేజులు రెవెన్యూకు సంబంధించిన అన్ని రకాల దరఖాస్తు ఫారంలు వన్ వీలు లభించును.



### వినాయక మండపం సందర్శించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ పట్టణ కేంద్రంలో వినాయక మండపాలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ నాయకులు పాల్గొన్నారు.



### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన ఊదరి దశరథ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2,25,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు.

## సాగర్ కొత్త వంతెన వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

**ప్రజాపక్షం/నందికొండ:** చంద్రగ్రహణం సమీపిస్తున్న సందర్భంగా గణేష్ నిమజ్జనాన్ని చంద్ర గ్రహణానికి ముందే పూర్తి చేయాలన్న ఉద్దేశంతో నాగార్జునసాగర్ కొత్త వంతెన వద్ద భారీగా నిమజ్జన వాహనాలతో నిండిపోయింది. అంతేకాకుండా వరుసగా సెలవు రోజులు రావడం నిమజ్జనం వాహనాలతో పాటు సాగర్ ను సందర్శించే పర్యటకుల సంఖ్య కూడా అధికంగా ఉండటంతో శుక్రవారం ఉదయం కొత్త వంతెన పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో గంటల తరబడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉద్యోగాలకు వెళ్తున్నవారు, అత్యవసర సేవల కోసం ప్రయాణిస్తున్న వారు వాహనాల మ ధ్య ఇరుక్కుపోయారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి ట్రాఫిక్ ని పునరుద్ధరించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పరిస్థితి ఇదేవిధంగా కొనసాగేలా కనిపిస్తుంది.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ మండల విద్యాధికారి, ఉత్తమ గురువు ఓరుగంటి రవిని గురుపూజోత్సవం సందర్భంగా యశోధ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, డాక్టరేట్, సామాజిక కార్యకర్త, మాజీ సర్పంచ్ నరాల రుక్మారావు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంధం సైదులు, చల్లా గురవయ్య, ఎంఎల్ నర్సింహరావు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఉపాధ్యాయులు విద్యార్థుల గొప్ప భవిష్యత్తుకు సోపానాలు వంటి వారని, వారు జ్ఞాన ప్రధాతలని స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మలిగిరెడ్డి భీమార్జునరెడ్డి అన్నారు. కళాశాలలో జరిగిన మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగరాజు, శివకృష్ణ, రవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందని సామాజికవేత్త డాక్టర్ రాజు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరద్‌నాయక్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ భవన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిటైర్డ్ అధ్యాపకులను, ఉపాధ్యాయులను వారు శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. అనంతరం మాజీ డైట్ అధ్యాపకులు సైదులు, ఉపాధ్యాయులు చంద్రయ్య, చందు, అంజయ్య, అరుణ, మంగమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, చేగొండి మురళీయాదవ్, గోపినాయక్, సిరసాల శ్రీనివాస్, కోల సైదులు, బాసాని గిరి, నాగభూషణం, దుర్గయ్య, సుధాకర్, మహేష్‌గౌడ్, ఎల్లయ్యపాల్గొన్నారు.






దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని సెయింట్‌జాన్స్, శిష్య పాఠశాలల ఛైర్మన్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ శిరీషలు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని శుక్రవారం ఉపాధ్యాయులకు ఆటలపోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు.



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు గురువులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, ఏలే హనుమంత్, సతీష్ పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నలగొండ టౌన్ : మోడల్ స్కూల్ తిప్పర్తిలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిజేస్తున్న మేకల రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ్యుడుగా ఎంపికయ్యారు. శుక్రవారం నల్లగొండలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.





ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉపాద్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని పాఠశాలలో ఘనంగా ఉపాద్యాయుల ను సత్కరించారు.

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణితం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కోమటి సతీష్ కుమార్‌ను లైన్స్ క్లబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చర్లపల్లి సిఐఎస్‌లో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ హైదరాబాద్ సెక్రటరీ, ప్రోగ్రాం కన్వినర్ జి.ముత్యం రెడ్డి, డిస్టిక్ గవర్నర్ కె.ఇన్నారెడ్డి, అంబళ్ల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణణ్

ప్రజాపక్షం/కోదాడ: ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ అని ఎక్సైజ్ జాయింట్ డైరెక్టర్ కమిషనర్ సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో కోదాడ పెన్షనర్స్ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సోమిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగన్‌మోహన్‌రావు, వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువరప్రసాద్, భ్రమరాంబ, స్వరూఫరాణి, తిరుపతమ్మ, మల్లెంపల్లి వెంకటేశ్వర్లు, నర్సయ్య పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం కార్యక్రమం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : పట్టణంలోని పిఎస్ఆర్ సెంటర్‌లో పిఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ వార్డు కౌన్సిలర్ పోలగాని కవిత బాలుగౌడ్ పాల్గొని మాట్లాడారు. ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించి లక్కీ డ్రాలో కుమార్తె చిన్నారి స్వాన్వి స్కూటీని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గుండు నరసింహ, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## లంబోదరకు ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/కోదాడరూరల్: మండల పరిధిలోని గుడిబండ ఎస్సీ కాలనీలో ఉన్న వినాయక మండపం వద్ద పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, రమాదేవి దంపతులు లంబోదరకు ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరు ఐక్యంగా ఉండి విగ్రహాలు ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. వినాయక నిమజ్జనంను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పులిచింతల గేట్ల వద్ద ఇంద్రధనస్సు ప్రజలను కనువిందు

ప్రజాపక్షం/చింతలపాలెం: చింతలపాలెం మండల కేంద్రంలో గల పులిచింతల ప్రాజెక్టు నందు శుక్రవారం గేట్ల నుండి నీరు విడుదల కావడంతో ఇంద్రధనస్సు రూపంలో పర్యాటకులకు కనువిందు చేసింది. దీనిని ప్రజాపక్షం తన కెమోరాలో బంధించారు.




# ప్రమాద భరితంగా రహదారులు...

### మూలమలుపుల వద్ద దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలు......

### ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారుల అవస్థలు..



ప్రజాపక్షం/నందికొండ: నందికొండ మున్సిపాలిటీలోని ప్రధాన రహదారి వెంట అనేక చోట్ల మూలమలుపు వద్ద ఏపుగా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో వాహనదారులు ఇబ్బందికి గురవుతున్నారు ఇక్కడ మూల మలుపులు ఉన్నట్లు గుర్తించే విధంగా సూచిక బోర్డులు లేకపోవడం, ఎక్కడ మూల మలుపులు ఉన్నాయో తెలియక ఆ ప్రాంతాల వద్ద దట్టంగా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో హఠాత్తుగా వాహనదారులు వేగాన్ని అదుపు చేయలేక తరచూ ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రధానంగా నందికొండ మున్సిపాలిటీలోని డౌన్ పార్క్ ముత్యాలమ్మ గుడి, బుద్ధవనం, దయ్యాల గండి మూలమలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ఇక క్రింది రోడ్డు వద్ద పెరిగిన పిచ్చి మొక్కల గురించి పట్టించుకునే నాథుడు లేడు మూల మలుపుల వద్ద కనీసం సూచి బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్ల వెంట చెట్లు భారీగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాలలో ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. గతంలోఈ రోడ్డును విస్తరించినా మూల మలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఈ రోడ్డులో రెండు మూడు చోట్ల మూల మలుపులు ఉండడం వ ల్ల వర్షాలకు పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుని అనేకమంది మృత్యువాత పడటం గమనార్హం. దయ్యాల గండి మలుపు వద్ద ఒక వైపు నది మరో వైపు లోయ ,పెద్ద పెద్ద బండారాళ్లు ఉండటంతో ఇది ఎప్పుడు ప్రమాదకరంగానే ఉంటుంది. గతంలో అనేక మలుపులతో ఉన్న ఎత్తిపోతలకు వెళ్ళే రహదారిని ఏ విధంగా అయితే రాళ్లను తొలగించి రోడ్డును నేరుగా చేశారో అదేవిధంగా ఇక్కడ కూడా చేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరగకుండా శాశ్వతంగా నివారించవచ్చని స్థానికులు,ప్రయాణికులు, వాహనదారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.